సరుకుల పంపిణీ

లంబాడీ తండా (విస్సన్నపేట): లంబాడీ తండా పంచాయతీలో కొర్రా తండాలో విద్యుతు షార్ట్ సర్క్యూట్‌తో కొర్రారాములుకు చెందిన ఇల్లు శుక్రవారం దగ్ధం అయింది. సర్పంచి దారావతు బోడి, సూర్య చేతుల మీదుగా నిత్యావసర సరుకులు అందజేశారు.

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

- తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి
- వినగడపలో గడప గడపకు మన ప్రభుత్వం



వినగడపలో బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

వినగడప(గంపలగూడెం): ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను గుమ్మవద్దనే అమలు పరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. గంపలగూడెం మండలం వినగడపలో శుక్రవారం ఆయన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులను వెంట బెట్టుకొని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. గడచిన నాలుగు సంవత్సరాల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేకూరిన లబ్ధిని వివరించారు. వివరాలతో ముద్రించిన బుక్‌లెట్లను అందజేశారు. కట్టిలేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని, కాలనీ గృహాలు మంజూరు చేయాలని, ఒడ్డెర కాలనీలో బోరు ఏర్పాటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. లక్ష్మీఅచ్చం పేరంటాళ్ళమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్ మేచినేని నాగమల్లేశ్వరరావు, సొసైటీ చైర్మన్ పెమ్మిరాజు ఆంజనేయులు, సర్పంచ్ చిమట ఉమాదేవి, పరిటాల పద్మ, ఎంపీపీ జీ శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కే శామ్యూల్,చావా వెంకటేశ్వరరావు, సీహెచ్ నర్సారెడ్డి, జీ చెన్నకేశవరెడ్డి, అత్తునూరి పద్మారెడ్డి, ఆలపాటి ఉమామహేశ్వరరావు, మీసాల కోటిబాబు, మాజీ ఎంపీపీ కోట దాసు, నాయకులు బొల్లా కరుణాకరరావు, గోసు శ్రీను, ఏఎంసీ ఉపాధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వరరావు, నెమలి దేవస్థాన కమిటీ చైర్మన్ కే శశిరేఖ, ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి, సీఐ ఆర్ భీమరాజు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మైలవరం: యువ న్యాయవాదులకు సీఎం జగన్ వైఎస్సార్ లా నేస్తం నిధులు జమచేయడం అభినందనీయమని మైలవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ అధ్యక్ష కార్యదర్శులు మాదు ఆంజనేయులు, ఓర్సు శ్రీనివాసరావు తెలిపారు. మైలవరం బార్ అసోసియేషన్ హాల్ ప్రాంగణంలో స్థానిక బార్ అసోసియేషన్ యువ న్యాయవాది ప్రత్తిపాటి రాముకు లానేస్తం నిధులు మంజూరైన సందర్భంగా శుక్రవారం లీగల్ సెల్ అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. యువ న్యాయవాదులు ఎం.తనూజ్, దినేష్, ఏజీపీ పజ్జూరు వెంకట సాంబశివరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్దవరపు వెంకట్రావు, ఎం.శరత్‌బాబు పాల్గొన్నారు.

తిరువూరు: వైఎస్సార్ లా నేస్తం నిధులు మంజూరు సందర్భంగా స్థానిక కోర్టులోని జూనియర్ న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. బ్యానర్‌తో ప్రదర్శన చేశారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యా య వాదులు మాకరాజు రాంమోహన్‌రాజు, రేగళ్ల మోహన్‌రెడ్డి, ఏ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

మూఢనమ్మకాలను వీడాలి

తోటమూల(గంపలగూడెం): ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు మూఢ నమ్మకాలను వీడి శాస్త్రీయ ఆలోచనలు పెంచుకోవాల్సిన అవసరం ఉందని గంపలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాలలో శుక్రవారం జేవీవీ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి సభ్య త్వ నమోదును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జేవీవీ ప్రజల్లో చైతన్యం పెంచటానికి కృషి చేస్తుందన్నారు. జేవీవీలో సభ్యులుగా చేరి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్, మండల అధ్యక్షులు కే.శేషగిరి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

షిర్డీసాయి భక్తుల భిక్షాటన

తిరువూరు: స్థానిక షిర్డిసాయి మందిర భక్తబృంద సభ్యులు శుక్రవారం భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుపౌర్ణమి పర్వదిన సందర్భంగా 3న భారీ ఎత్తున అన్నదానం చేయనున్నట్టు తెలిపారు. ఈ మేరకు తిరువూరు షిర్డీసాయి మందిర భక్తబృంద సభ్యులు భిక్షాటన చేశారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

వినగడప(గంపలగూడెం): మండలంలోని వినగడప సచివాలయం పరిధిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉదయం 7 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కే.రక్షణనిధి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తారన్నారు.అధికారులు హాజరు కావాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని వైఎస్సార్‌సీపీమండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు కోరారు.

పంటల బీమా జాబితా ప్రదర్శన

మూలపాడు(ఇబ్రహీంపట్నం): డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా అర్హుల జాబితా మండలంలోని వివిధ గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో శుక్రవారం ప్రదర్శించారు. ఈ పథకం కింద వరిసాగు రైతులు మూలపాడులో 38 మంది, కేతనకొండ 93 మంది, కొటికలపూడిలో 38 మంది లబ్ధిపొందనున్నారని ఏవో శైలజ తెలిపారు. రైతులు జాబితాలో పేర్లు సరిచూసుకుని అభ్యంతరాలు ఉంటే జూలై 4వ తేదీలోపు వ్యవసాయ సహాయకుల ద్వారా ఆన్‌లైన్‌లో తెలియ జేయాలని కోరారు.

ఆప్ కన్వీనర్‌గా వెంకటేశ్వరరావు

తిరువూరు: ఆమ్ ఆద్మీ పార్టీ తిరువూరు నియోజకవర్గ కన్వీనర్‌గా ఏకొండూరు మండలం మారేపల్లికి చెందిన చిలపరపు వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక అశోక్‌నగర్లోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కరపత్రాల పంపిణీ

గణపవరం(మైలవరం): ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశంలో ఎంతో కాలంగా పరిష్కారం కాని సమస్యలు కూడా పరిష్కరించబడ్డాయని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేగళ్ళ రఘునాథరెడ్డి తెలిపారు. మైలవరం మండలం తోలుకోడు, గణపవరం, చంద్రాలలో ప్రధాని మోడీ పాలన 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. బీజేపీ నాయకులు వెంకటేశ్వరరావు, జే. శేఖర్, సాయి దాశరథి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి కన్వీనర్‌గా రంగారెడ్డి

విస్సన్నపేట: భగవాన్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్‌గా జగ్గవరపు రంగారెడ్డి నీయమితులయ్యారు. గతంలో కన్వీనర్‌గా పని చేసిన అనుమోలు రాజారావు స్థానంలో రంగారెడ్డి సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు కె.శ్యాంప్రసాద్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. నూతన కార్యవర్గంలో వివిధ సేవలకు సంబంధించి కన్వీనర్లుగా రాంబాబు, జీవీ చలపతిరావు, జీవీ నాగేశ్వరరావు, మంగళాద్రీ, మహిళా కన్వీనర్లు అనుమోలు లక్ష్మి, జ్యోతి, నీలిమ, పావనిలను నియమించారు.

అర్హులైనవారి సంక్షేమమే లక్ష్యం

విస్సన్నపేట: అర్హులైన వారందరికీ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించటం కొరకే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమని ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి అన్నారు. స్థానిక సచివాలయం-3 వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లకు, గృహసారథులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జెడ్పీటీసీ బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, జేసీఎస్ మండల ఇన్‌చార్జీ అనుమోలు శివబాజీ, వైస్ఎంపీపీ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, సిరసాని ప్రకాష్, నెక్కళపు కుటుంబరావు, ఉపసర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు తిరుపతిరావు, హరి, ఎమ్ఎల్ఓ కేశవ, ఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పథకాలు మంజూరు చేస్తాం..

చాట్రాయి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విశ్వనాథరావు సూచించారు. శుక్రవారం మండలంలోని కోటపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తగిన ఆధారాలు ఉంటే సంక్షేమ పథకాన్ని మంజూరు చేస్తామని చెప్పారు. సర్పంచ్ పరసా సత్యనారాయణ, ఎంపీడీఓ దుర్గా ప్రసాదు, ఈవోపీఆర్డీ నాగరాజు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

చాట్రాయి: స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో బీజామృతం తయారీపై రైతులకు శుక్రవారం వీఏఏ జి.రాజేశ్వరి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం.గోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చార్జిషీట్ వేసిన వెంటనే తెలియజేయాలి

నూజివీడు: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల్లో చార్జిషీట్ దాఖలు చేసిన వెంటనే పోలీస్ అధికారులు కలెక్టర్ కార్యాలయం దృష్టికి తీసుకెళ్తే బాధితులకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందజేస్తారని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నూజివీడు డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రతి మూడు నెలలకోసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. సివిల్ రైట్స్ డేను ప్రతినెలా చివరి పనిదినం రోజున మండలంలో ఏదో ఒక గ్రామంలో నిర్వహించి దానికి డివిజనల్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వాలని తహసీల్దార్‌కు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల పురోగతిపై సమీక్షించారు. కమిటీ సభ్యులు నత్తా నాగేశ్వరరావు, ఉదయగిరి కృపారావు రేగుంట రోడ్డు, ఇళ్ల స్థలాల సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ కొండను లెవెల్ చేయిస్తామని, డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్ గౌడ్, ఏఎస్‌డబ్ల్యూవో డి.శ్రీనివాసరావు, తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు, సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి, నూజివీడు రూరల్, ఆగిరిపల్లి, ధర్మాజీగూడెం ఎస్సైలు తలారి రామకృష్ణ, నంబూరి చంటిబాబు, పి.చెన్నారావు, సభ్యులు జగన్నాథం వాకిలయ్య పాల్గొన్నారు.

శాకంబరీ అలంకరణ

పెనుగొలను(గంపలగూడెం): మండలంలోని పెనుగొలనులో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆషాఢమాసం శుక్రవారం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వి. వెంకటేశ్వరస్వామిచే వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలతో రాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి, అమ్మవార్లకు నరసింహ స్వామికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపారు. స్వామిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

అమ్మవారికి గాజుల అలంకరణ

కొణిజెర్ల(గంపలగూడెం): కొణిజెర్ల బీసీకాలనీలో నాగ కనకదుర్గమ్మ ఆలయంలో అషాఢ మాసం సందర్భంగా అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముందుగా అమ్మవారికి అభిషేకం, నూతన వస్త్రాలంకరణ చేశారు. అనంతరం వివిధ రంగుల గాజులతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారు.

భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ

గంపలగూడెం: గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా గంపలగూడెంలో శిరిడి సాయిబాబా పల్లకి ఉత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పల్లకిలో బాబా విగ్రహాన్ని భక్తులు గ్రామంలోని ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం జరిపారు. భక్తులు నీళ్ల వారబోసి కొబ్బరికాయలు కొట్టారు. మహిళలు విశేషంగా పాల్గొన్నారు.